


# SUNDARAYYA VIGNANA KENDRAM

1-8-1/B/25/A, Bagh Lingampally,
Hyderabad - 44. A.P., India.
Telefax : 91-40-27667543



Managing Trustee : Y. RADHA KRISHNA MURTHY
Secretary : C. SAMBI REDDY
Treasurer : ALLURU SATYANARAYANA


## అమరజీవి సుందరయ్య 23వ వర్ధంతి

## కార్యదర్శి నివేదిక 19-05-2008

సుందరయ్యగారిని గురించి తెలియని వారుండరు. ఆయన నిరాడంబరత, త్యాగనిరతి, కష్టజీవుల రాజ్యంకొరకు ఆయన సాగించిన అవిశ్రాంత పోరాటం - అన్నీ అందరూ యెరిగినవే. ఆయన స్మృతిచిహ్నంగా యేర్పడిందే సుందరయ్య విజ్ఞాన కేంద్రం.

సుందరయ్య విజ్ఞాన కేంద్రం ప్రధాన ఉద్దేశ్యం మన సాంస్కృతిక వారసత్వాన్ని సమీకరించి, భద్రపరిచి, ప్రపంచానికి అందుబాటులోకి తేవడంతోపాటు భవిష్యత్తరాలకు అందించడం కూడా. దానికితోడు సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలు, సోషలిస్టు సిద్ధాంతం, ఆచరణలపై పరిశోధనను ప్రోత్సహించడం మరియు ప్రజాస్వామ్య. లౌకిక బృందాలతో కలిసి లేదా స్వతంత్రంగా పరిశోధనను చేపట్టడం.

## శోధన

సమగ్రాభివృద్ధి ప్రణాళికా రచనకు సంబంధించిన పని ప్రారంభించి సంవత్సరానికి పైగా అయింది. ప్రభుత్వ సమాచారంతో, 22 అభివృద్ధి సూచీల ఆధారంగా మండలస్థాయి వరకు Composite Indexలు, రంగాలవారీ Indexలు తయారుచేసి యీ సూచికల ఆధారంగా వివిధ ప్రాంతాలు, వుపప్రాంతాలు, జిల్లాలమధ్య అభివృద్ధిలోని అసమానతలను లెక్కించడం పూర్తియింది.

వివిధ తరగతుల గ్రామీణ ప్రజానీకానికి సంబంధించి వారి ఆదాయ వ్యయాలు, ఆర్థిక, సామాజిక స్థితిగతుల అధ్యయనం కొరకు గ్రామసీమల శాంపిల్ సర్వేను ప్రారంభించాము. యిప్పటికి 8 గ్రామాల సర్వే పూర్తి చేశాము. ఆదాయాల్లో విపరీతమయిన వ్యత్యాసాలు కనిపించాయి . సామాజిక తరగతులవారీ చూస్తే భూపంపిణీలో విపరీతమయిన వ్యత్యాసాలు, ప్రభుత్వం చెప్పే లెక్కలకు (32%) భిన్నంగా 5వ తరగతిలోపే బడిమానేసే పిల్లలు 60 నుండి 75 శాతం వరకు వుండటం బయటపడింది. యిలాంటి అనేక విషయాలు యీ సర్వేద్వారా వెలుగులోకి వస్తాయి. 100 గ్రామాలను సర్వే చేయాలనే ప్రయత్నంలో వున్నాము.


E-mail : svk.secretary@gmail.com
Website : www.sundarayya.org
Reg. Office : Akulavari Street, Vijayawada - 02, A.P., India.

# పరిశోధనా గ్రంథాలయం

గ్రంథాలయములో వున్న పుస్తకాల సంఖ్య 2 లక్షల 30 వేలకు చేరింది. అందులో

| | |
|---|---|
| తెలుగు : | 46364 |
| వుర్దూ: | 40000 |
| ఇంగ్లీషు: | 131236 |
| జర్నల్స్ (ఇంగ్లీష్ తెలుగు): | 15000 |
| మొత్తం: | 232600 |

ఇవిగాక వెయ్యికి పైగా వ్రాతప్రతులున్నాయి. గ్రంథాలయం పెద్దదేగాని దాన్ని వుపయోగించుకొనేవారే తక్కువగా వున్నారు. ఆ వివరాలు దిగువన యిచ్చాము.

| | |
|---|---|
| పి.హెచ్.డి.: | 12 |
| యం. ఫిల్.: | 7 |
| అధ్యాపకులు: | 10 |
| పోటీపరీక్షలకు హాజరయ్యేవారు: | 15 |
| ఇంగ్లీషులో సమాచారంకొరకు వచ్చినవారు: | 63 |
| తెలుగులో సమాచారం కొరకు వచ్చినవారు: | 721 |
| మొత్తం= | 828 |

పరిశోధన కొరకు యెన్నుకొన్న అంశాలు:

తెలుగు సాహిత్యం:: శతకములు, ప్రబంధములు, కావ్యాలు

Inscriptions: Cuddapah, Andhradesa

చరిత్ర:: తెలంగాణా సాయుధ పోరాటం, భారత స్వాతంత్ర్యసంగ్రామము, కృష్ణా జిల్లా స్వాతంత్ర్యోద్యమ చరిత్ర, స్వాతంత్ర్య సమర సేనానులు, రైతు ఉద్యమాలు వాటి చరిత్ర.

## యీ సంవత్సరం పుస్తకాలు బహూకరించిన ప్రముఖులు:

1) ఆంధ్రజ్యోతి (దినపత్రిక) యాజమాన్యం: 2000 తెలుగు పుస్తకాలు

Subjects: Literature, Poetry, Fiction, Biographies

2) కె.వి. రఘునాథరెడ్డిగారు:

తెలుగు: 34
ఇంగ్లీషు: 977
మొత్తం: 1011
విషయం: నివేదికలు, రాజకీయ, ఆర్థిక, చారిత్రక గ్రంథాలు

3) శ్రీ తిరుమల రామచంద్రగారు

తెలుగు: 485

ఇంగ్లీషు: 45
మొత్తం: 530
విషయం:: ఆంధ్ర విజ్ఞాన సర్వస్వాలు, తెలుగు సాహిత్యం

4) అరుణా పబ్లిషింగ్ హౌస్‌వారు:
తెలుగు: 35
రంగనాయకమ్మగారి రచనలు (Reprint చేసినవి)

5) సూరిశెట్టి ఆదినారాయణమూర్తిగారు:
15 వాల్యూమ్స్ - ఆంధ్రమహాభాగవతం

6) శ్రీ తాపీ ధర్మారావుగారి కలెక్షన్:
తెలుగు : 58 (అన్నీ తెలుగు సాహిత్యానికి సంబంధించినవే)

7) B. N.Uniyal:

390 English Books
Subjects: (a) The Historian's History of the World. 25 Vols.
(b) Collier Encyclopedia 24 Vols.
(c) Psychology, Philosophy, Biographies, Poetry, Fiction

## మైక్రోఫిల్మింగ్

తెలుగులోవున్న విలువయిన, అరుదయిన అనేక గ్రంథాలు వివిధ పురాతన గ్రంథాలయాలలో జీర్ణావస్థకు చేరుతున్నాయి. అది మన సాంస్కృతిక సంపద. దాన్ని మనం కాపాడుకోవాలి. అందులో భాగంగా జీర్ణావస్థలో వున్న 2000 అరుదయిన గ్రంథాలను మైక్రోఫిల్మ్ చేశాము. దానికి బ్రిటీష్ లైబ్రరీ 26 లక్షల రూపాయల గ్రాంటు యిచ్చింది. అలాంటి గ్రంథాలు అనేకం యింకా వున్నాయి. కాబట్టి యీ సంవత్సరం మరలా బ్రిటీష్ లైబ్రరీ గ్రాంటు కొరకు దరఖాస్తు పెడుతున్నాము.

## కాటలాగింగ్

తెలుగులో ప్రచురింపబడిన పుస్తకాలన్నింటినీ ప్రపంచానికి అందుబాటులోకి తీసుకరావాలనేది మాప్రయత్నం. కాటలాగింగ్ మార్క్ ఫార్మాట్‌లో చేసి OCLCకి అందిస్తే అది అందరికీ అందుబాటులోకి వస్తుంది. అందులో భాగంగా యిప్పటికి దాదాపు 50 వేల తెలుగు

మరియు వుర్దూ పుస్తకాలకు మార్క్‌ఫార్మాట్‌లో కాటలాగులు తయారుచేసి ప్రపంచానికి అందుబాటులోకి తెచ్చాము. ఈపనిని కొనసాగించే ప్రయత్నం చేస్తున్నాము.

## పఠనాలయం, కళానిలయం, నృత్యశాల

పఠనాలయాన్ని నిత్యం 350 నుండి 400 మంది వుపయోగించుకుంటున్నారు. బాలబాలికల నృత్యశిక్షణాలయానికి 25 మందికి తగ్గకుండా వస్తున్నారు. దాని వార్షికోత్సవం యెప్పటి మాదిరిగానే పిల్లల తల్లిదండ్రులు, బంధుమిత్రుల సమక్షంలో బాగా జరిగింది.

సుందరయ్య కళానిలయం, మినీహాలు, నిత్యం కార్యక్రమాలతో నగర ప్రజల సాంస్కృతిక అవసరాలను తీరుస్తున్నాయి.

## భవన నిర్మాణం

విస్తరిస్తున్న విజ్ఞాన కేంద్రం కార్యకలాపాలకు తగినట్లు గచ్చిబౌలిలో నూతన భవన సముదాయ నిర్మాణాన్ని చేపట్టాము. పని చురుకుగా సాగుతుంది. డిశంబరులోగా పూర్తి కావచ్చు.

యింతకాలం దాతలు అనేక విధాలుగా తోడ్పాటునందించారు. వారి అండదండలు, ట్రస్టు సభ్యుల దీక్ష, సిబ్బంది తోడ్పాటుతోనే విజ్ఞానకేంద్రం యింతగా రాణింపుకు వచ్చింది. యిక్కడేకాదు, అంతర్జాతీయంగా పేరుప్రఖ్యాతులు గడించిన విదేశీ విశ్వవిద్యాలయాలు, విద్యారంగ సంస్థలనుండి కూడా అండదండలు సంపాదించగలిగే స్థాయికి అది చేరింది. యిదంతా మన సాంస్కృతిక సంపదను కాపాడి, ప్రపంచానికి అందుబాటులోకి తెచ్చి, మనగతాన్ని మరింత సమగ్రంగా అర్థం చేసుకోడానికి తోడ్పడేదిశలో పరిశోధనను ప్రోత్సహించడానికే. నూతన భవన నిర్మాణానికి ఖర్చులు కూడా అనుకున్నదానికంటే బాగా యెక్కువ అయ్యాయి. మా యీ ప్రయత్నానికి యింతకు ముందు మాదిరిగానే యిప్పుడు కూడా పుష్కలంగా మీ తోడ్పాటు అందగలదని ఆశిస్తున్నాను. అందించాలని కోరుతున్నాను.

విజ్ఞానకేంద్రం పురోభివృద్ధికి తోడ్పడిన దాతలందరికి మరొక్కమారు ధన్యవాదాలు తెలియజేస్తూ సభకు విచ్చేసిన పెద్దలు, సోదర, సోదరీమణులులందరకూ విజ్ఞానకేంద్రం తరపున స్వాగతం చెబుతూ శెలవుతీసుకొంటున్నాను.

హైదరాబాద్
19-05-2008

సి. సాంబిరెడ్డి
కార్యదర్శి